వాహనం ఢీకొని విద్యార్థి మృతి

దుండిగల్, మార్చి 8: గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కామారెడ్డి జిల్లా, నసూల్ రాబాద్ మండలం, బొప్పానుపల్లి కి చెందిన కేతావత్ శంకర్ నాయక్, పార్వతి దంపతుల కొడుకు కేతావత్ నాను (21), బాచుపల్లి లోని విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతూ సమీపంలో ఉన్న కళాశాల వసతి గృహంలో ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో నాను, తన స్నేహితులు కార్తీక్, విశ్వంత్ అనే మరో ఇద్దరు విద్యార్థులతో కలిసి శనివారం స్కూటీపై హాస్టల్ నుంచి బయలుదేరి ప్రగతి నగర్ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో స్కూటీ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలోకి చేరగానే వెనుక నుంచి వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెనుక కూర్చున్న నాను ఎగిరి కింద పడడంతో అతని పైనుంచి వాహనం దూసుకెళ్లింది. దీంతో తీవ్రంగా గాయపడిన నాను అక్కడికక్కడే మృతి చెందగా, కార్తీక్, విశ్వంత్ గాయాలతో బయటపడ్డారు.

బైకుపై వెళ్తుండగా..

అమీర్‌పేట్ మార్చి 8 : ద్విచక్ర వాహనంపై వేగంగా వెళ్తున్న యువకులు రోడ్డు ప్రమాదానికి గురైన ఘటన సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అస్సాంకు చెందిన రాహుల్ సత్నామి, రజనీ సత్నామి, బాజీ సత్నామిలు కూలి పనిచేస్తూ ఫతేనగర్ లోని దీన్ దయాల్ నగర్ లో నివాసముంటున్నారు. శుక్రవారం అర్ధరాత్రి అమీర్‌పేట్ నుండి భరత్ నగర్ ఫ్లైఓవర్ మీదుగా దీన్ దయాల్ నగర్ కు చేరుకునేందుకు ఈ ముగ్గురు ద్విచక్ర వాహనంపై వేగంగా వెళ్తూ మెట్రో పిల్లర్‌ను రాహుల్ సత్నామి అదుపుతప్పి ఢీకొన్నాడు. ఈ ఘటనలో రాహుల్ అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

మరో రోడ్డు ప్రమాదంలో..

శంషాబాద్ రూరల్, మార్చి 8 రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్– బెంగుళూరు జాతీయ రహదారిలో మధన్‌పల్లి గ్రామ సమీపంలోని హనుమాన దేవాలయం వద్ద గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన్నట్లు సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోర్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు.

మహిళా దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఉత్సాహంగా సాగిన రన్‌ఫర్‌యాక్షన్, (కింది ఫొటో) కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, సీపీ సీవీ ఆనంద్ తదితరులు

ఉత్సాహంగా సాగిన మహిళా రన్

హాజరైన మంత్రి సీతక్క సీపీ సీవీ ఆనంద్

సిటీబ్యూరో, మార్చి 8(నమస్తే తెలంగాణ)/ఖైరతాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ సిటీపోలీస్ ఆధ్వర్యంలో శనివారం నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజా వద్ద రన్ ఫర్‌యాక్షన్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ హాజరై జెండా ఊపి 5కె, 2కె రన్‌ను ప్రారంభించారు. సీతక్క మాట్లాడుతూ మహిళలలో ఆత్మస్థైర్యం పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ నగరపోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న18 వేల సిబ్బందిలో 30 శాతం మంది మహిళలే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ సీపీ విక్రమ్‌సింగ్ మాన్, క్రైమ్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్, ట్రాఫిక్ అడిషనల్ సీపీ జోయల్ డేవిస్, అడ్మిన్ జాయింట్ సీపీ పరిమళ హానానూతన్, డీసీపీలు స్నేహా మెహరా, రక్షితాకృష్ణమూర్తి, రశ్మి పెరుమాల్, శిల్పావల్లి, లావణ్యనాయక్, ధార కవిత, శ్వేత, విజయ్‌కుమార్, బాలస్వామి, చైతన్యకుమార్, రాహుల్ హెగ్డే, చంద్రమోహన్, వైవిఎస్ సుధీంద్ర, ఎన్ అశోక్‌కుమార్, ఆర్ వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మహిళలపై హింసకు వ్యతిరేకంగా

మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ది ఒబెస్ట్రిక్ అండ్ గైనకాలజీ సొసైటీ ఆఫ్ హైదరాబాద్, ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ గైనకాలజికల్ అండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మార్గ్‌లోని హెచ్‌ఎండీఏ మైదానం వద్ద ధీరా పేరుతో వాకథాన్ నిర్వహించారు.

గ్రీన్ ఛానల్ ద్వారా మెట్రోలో అవయవాల తరలింపు

మన్సూరాబాద్, మార్చి 8: బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాలను మరికొందరికి అమర్చి ప్రాణదానం చేసేందుకు జీవన్ దాన్ తెలంగాణ గ్రీన్ ఛానల్ ను ఏర్పాటు చేసింది. గ్రీన్ ఛానల్ ద్వారా బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాలను ఎల్బీనగర్ కామినేని నుంచి జూబ్లీహిల్స్ లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. నల్గొండ జిల్లా, పడమటిపల్లె, గోకుల్ నగర్ కు చెందిన కడారి జంగయ్య(49) ఈనెల 3న ఇంట్లో ఒకసారిగా కుప్పకూలి పడిపోవడంతో చికిత్స నిమిత్తం ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రికి తరలించారు. గత ఐదు రోజులుగా ఆయనకు చికిత్స అందించినప్పటికీ కోలుకోలేదు.. శనివారం ఆయనకు బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు గుర్తించారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాలను దానం చేసినట్లయితే మరికొందరికి ప్రాణం పోయవచ్చునని జీవన్ దాన్ ప్రతినిధులు జంగయ్య కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యులు బ్రెయిన్ డెడ్ అయిన జంగయ్య అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో జీవన్ దాన్ ప్రతినిధులు జంగయ్య అవయవాలను ఇతర వ్యక్తులకు అమర్చేందుకు సరైన సమయంలో అపోలో ఆసుపత్రికి తరలించేందుకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేశారు. గ్రీన్ ఛానల్ ద్వారా మొదట అంబులెన్సులో ఎల్బీనగర్ కామినేని నుంచి రాత్రి 8.04 గంటలకు బయలుదేరి నాగోల్ మెట్రో వద్దకు 8.12 గంటలకు చేరుకున్నారు. నాగోల్ మెట్రోలో 8.12 గంటలకు బయలుదేరి జూబ్లీహిల్స్ మెట్రో స్టేషన్ కు 8.35కు చేరుకున్నారు. అక్కడి నుంచి అంబులెన్స్ లో అపోలో ఆసుపత్రికి 8.40 గంటలకు చేరుకున్నారు. గ్రీన్ ఛానల్ ద్వారా అవయవాలను అంబులెన్స్ లో 13 నిమిషాలు.. మెట్రోలు 23 నిమిషాల ప్రయాణం సాగింది.. కామినేని నుంచి అపోలో ఆసుపత్రికి అవయవాలను చేర్చేందుకు 36 నిమిషాల సమయం పట్టింది. రెండు కిడ్నీలు, గుండె, రెండు కార్నియాలను తరలించారు. రాచకొండ పోలీసులు, మెట్రో సహకారంతో అవయవాల తరలింపు ప్రక్రియ కొనసాగింది.

మెట్రోలో అవయవాలను తరలిస్తున్న దృశ్యం

(ఇన్‌సెట్‌లో) జంగయ్య (ఫైల్ ఫొటో)

కన్నతల్లి పై తనయుడు అఘాయిత్యం

సైదాబాద్/నాంపల్లి కోర్టులు, మార్చి 8: సభ్య సమాజం తలదించుకునేలా కన్నతల్లి పైనే లైంగిక దాడికి పాల్పడ్డాడు ఓయువకుడు. ఈ ఘటన శుక్రవారం రాత్రి మాదన్న పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాదన్న పేటలో ఓ బస్తీకి చెందిన దంపతులు కుటుంబం కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు(30) ఎలాంటి పనిపాట లేకుండా జులాయిగా తిరుగుతున్నాడు. గత నెలలో మద్యం మత్తులో పెద్ద కుమారుడు (30) కన్న తల్లి పై అత్యాచారానికి పాల్పడ్డాడు. అదేవిధంగా శుక్రవారం రాత్రి కూడా మద్యం సేవించిన మత్తులో ఇంటికి వచ్చి తల్లిని వేధిస్తూ ఆమెపై అఘాయిత్యానికి పాల్పడుతుండగా ఆమె చిన్న కుమారుడి సాయంతో మదన్నపేట్ పోలీసులకు ఫిర్యాడు చేసింది. ఈ మేరకు మాదన్నపేట డి ఐ దాస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నవవధువు ఆత్మహత్య

బాలానగర్, మార్చి 3 : నవవధువు అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ నరసింహరాజు తెలిపిన కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పార్వతీపురం జిల్లాకు చెందిన గంట శ్రీరాములు తన కుమార్తె విజయ గౌరీ (23)కి గత నెల 6న విజయనగరం జిల్లా నందిగామకు చెందిన ఈశ్వర్ రావు తో వివాహం జరిపించారు. వివాహం అనంతరం నవ దంపతులు బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి చింతల్ బాల్ రెడ్డి నగర్ లో నివాసం ఉంటున్నారు. శుక్రవారం భర్త ఈశ్వర రావు డ్యూటీ కోసం వెళ్లాడు. సాయంత్రం ఈశ్వరరావు ఇంటికి వచ్చి విజయ్‌గౌరిని పిలిచాడు. ఎంతసేపటికి తలుపులు తీయక పోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు తలుపులు తీసి చూడగా ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విజయ గౌరీ ఆత్మహత్యకు గల కారణాలు ఏమీ లేవని తండ్రి గంటా శ్రీరాములు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై లైంగిక దాడి.. ఆపై బాల్య వివాహం

బంజారాహిల్స్, మార్చి 8: బాలికను లోబర్చుకొని లైంగిక దాడి చేయడంతో పాటు బాల్య వివాహం చేసుకున్న యువకుడిని ఫిలింనగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముండే బాలిక (15) అదే ప్రాంతంలో నివాసముంటున్న కళ్యాణ్ బాబు(20)అనే యువకుడు రెండేళ్లుగా ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి లోబర్చుకున్నాడు. ఆమెను గత నెల నవంబర్ లో ఇంట్లోంచి తీసుకువెళ్లి విశాఖపట్నం యాదాద్రి తదితర ప్రాంతాల్లో తిప్పుతూ లైంగిక దాడి కి పాల్పడ్డాడు. గతంలోనే మిస్సింగ్‌కేసు నమోదు చేసిన పోలీసులు బాలిక ఆచూకీ తెలుసుకుని కుటుంబ సభ్యులకు అప్పగించారు. వారం రోజుల తర్వాత మళ్లీ బాలిక ఇంట్లోంచి వెళ్లిపోయింది. ఆమెను కళ్యాణ్ బాబు పెద్దలకు తెలియకుండా బాల్య వివాహం చేసుకున్నాడు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు శనివారం నిందితుడు కళ్యాణ్ బాబును అరెస్టు చేశారు. ఈ మేరకు కళ్యాణ్ బాబు మీద పోక్సో చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

లోక్ అదాలత్‌తోనే కేసులు పరిష్కారం

చర్లపల్లి, మార్చి 8 : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా ప్రధాన న్యాయవాది వి.బాలభాస్కర్‌రావు ప్రారంభించారు. జిల్లా కోర్టు అవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసి క్రిమినల్ కేసులు, మోటర్ ప్రమాద కేసులు, గృహ హింస, చెక్‌బౌన్స్ కేసులు, బ్యాంక్, ఫ్రిలిటిగేషన్ కేసులను పరిష్కరించారు. క్రిమినల్ కేసులు లక్ష ఎనబై ఏడు వేల ఎనిమిది వందల పన్నెండు కేసులను పరిష్కరించారు. అదేవిధంగా పందొమిది వేల తొమ్మిది వందల తొంబైఆరు ఫ్రిలిటిగేషన్ కేసులు, బ్యాంక్, చెక్‌బౌన్స్ కేసులను, మూడు వందల పదహారు సివిల్ కేసులను పరిష్కరించారు.

దారి దోపిడీ ముఠా అరెస్ట్

రూ. 18 లక్షలు, కారు స్వాధీనం

బండ్లగూడ, మార్చి 8 దారి దోపిడీకి పాల్పడిన ముగ్గురు దుండగులను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. దుండగుల నుంచి రూ.18 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ శిఖర జిల్లా ఫతేపూర్ కు చెందిన సచిన్ స్వామి కాటేదాన్ లోని సుమిత్ మోడీకి చెందిన ఎస్ఆర్ ఎమ్ ప్లాస్టిక్ కంపెనీలో పనిచేశారు. రెండు సంవత్సరాల క్రితం సచిన్ ను యాజమాన్యం పనిలో నుంచి తొలగించింది. అప్పటినుంచి పగపెంచుకున్నాడు. అదే కంపెనీలో పని చేస్తున్న తన గ్రామానికి చెందిన హేమంత్ శర్మతో చేతులు కలిపాడు. హేమంత్ శర్మ కంపెనీలో యజమాని కదలికలను సచిన్ కు అందించారు. సుమిత్ తను బామ్మర్ది జితేందర్ బాలాజీ ని రాఘవేంద్ర నగర్ లోని తన ఇంటి నుంచి రూ.20 లక్షలు తీసుకురమ్మని ఆదేశించారు. ఇది తెలుసుకున్న హేమంత్ సచిన్‌కు సమాచారం అందించాడు. టీవీఎస్ మోటార్ సైకిల్ పై రూపాయలను తీసుకువస్తున్న జితేందర్‌ను కారుతో వచ్చిన దుండగులు రాఘవేంద్ర కాలనీలో ఢీ కొట్టారు. జితేందర్ కింద పడిపోగానే రూ.20 లక్షల బ్యాగును తీసుకొని స్వామి ముఠా పరార్ అయింది. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ మైలార్‌దేవ్‌పల్లి క్రై విభాగం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. వాహనంలో నిర్మల్ నుంచి మహారాష్ట్ర వైపు వెళుతున్నట్టు గుర్తించారు. దీంతో రాజేంద్రనగర్ ప్రత్యేక పోలీసు బృందాలు పట్టుకున్నారు. వారి వద్ద రూ.18 లక్షలు, 3 మొబైల్ ఫోన్లు, కారును స్వాధీనం చేసుకున్నారు. చాకచక్యంగా వ్యవహరించి కేసును ఛేదించిన మైలార్‌దేవులపల్లి, సిసిఎస్, ఎస్ఓటి పోలీసులను డీసీపీ చింతమనేని శ్రీనివాస్ అభినందించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ శ్రీనివాస్

సైబరాబాద్‌లో స్పెషల్ డ్రైవ్..186 ప్రాంతాల్లో తనిఖీలు

సిటీబ్యూరో, మార్చి 8 (నమస్తే తెలంగాణ): శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సైబరాబాద్ పరిధిలో పోలీసులు స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 7న కమిషనరేట్ పరిధిలో అన్ని జోనల్ అధికారులు, ఠాణాలకు చెందిన పోలీసు బృందాలు, ఎస్ఓటీ, సీసీఎస్ బృందాలు కలిసి 186 ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఫామ్‌హౌస్‌లు, పబ్బులు, హుక్కా సెంటర్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 315మందిపై వివిధ రకాల కేసులు నమోదు చేశారు. ఇందులో డ్రగ్ టెస్టులు జరిపి, గంజాయి సేవించిన 8మందిని గుర్తించి కేసులు నమోదు చేశారు.

ప్రజల ఆస్తులతో రేవంత్‌రెడ్డి చెలగాటం

ఎంపీ ఈటల రాజేందర్

జగద్గిరిగుట్ట, మార్చి 8: హైడ్రా కత్తి వేలాడదీసి సీఎం రేవంత్ రెడ్డి చెలగాటమాడుతున్నారని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. జగద్గిరిగుట్ట కొండపై ఉన్న ఆలయాలకు ఇటీవల హైడ్రా నోటీసులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో శనివారం జగద్గిరిగుట్టలోని ఆలయాల నిర్వాహకులతో ఎంపీ ఈటల రాజేందర్ సమావేశమైయారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీరును ఆయన విమర్శించారు. ఓటేసి గద్దెనెక్కించిన ప్రజలకు అన్యాయం జరిగేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం సరికాదన్నారు. గతంలో ఇదే ప్రాంతం నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన రేవంత్ రెడ్డి జగద్గిరిగుట్ట వాసులకు అన్యాయం చేయడం తగదన్నారు. మినీ ఇండియా గా పేరు పడ్డ జగద్గిరిగుట్ట తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించిందన్నారు. కోట్లాది రూపాయల విలువైన భూముల కబ్జాలను అడ్డుకోకుండా పేదలు నిర్మించుకున్న ఇల్లు, ఆలయాలపై కక్ష సాధించడం సరికాదన్నారు. నల్ల చెరువులో కూల్చివేతల సందర్భంగా హైడ్రా పేరుతో ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిందని గుర్తు చేశారు. అది హైడ్రా సర్కారు చేసిన హత్య అని అన్నారు. జగద్గిరిగుట్ట ఆలయాల రక్షణకు తాను అండగా నిలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి, గిరివర్ధన్ రెడ్డి, జేకే శేఖర్ యాదవ్, ప్రవీణ్ గుప్తా, పున్నారెడ్డి, రమేష్‌గుప్త, దత్తాత్రేయ ఆలయాల నిర్వాహకులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట ఆలయాల నిర్వహకులతో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★శ్రీ శివ పంచాక్షరి పీఠం: శ్రీ రామశర్మ 40 సం॥ అనుభవం, విద్యా, వ్యాపారం, వివాహం, ఉద్యోగం, ఆరోగ్యం, ప్రేమవివాహం, రాజకీయం, రియల్ ఎస్టేట్ మొ॥ సమస్యలకు 100% పరిష్కారం. 7702139917. NT-327474

శ్రీ బాలాజీ జ్యోతిష్యాలయం

★శ్రీ బాలాజీ జ్యోతిష్యాలయం: మీ జాతకం చూసి వివాహ, వ్యాపార, ఉద్యోగ, సంతాన, విదేశాల్లో ఉద్యోగం, రాజకీయం, వాస్తు & సమస్త దోష నివారణ మార్గాలు సూచించబడును. సంప్ర: వి.దీక్షిత్: 7901055630. NT-329220

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-329208

WATER PROOFING

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

EDUCATION

★Graduate Marine Engineer (GME) One Year Residential DG Shipping. Placement Assured. Elig: B.Tech (Mech). RLINS Madurai. Contact for Admissions: 9848510223. NT-09463

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329213

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. NT-330701

TOURS & TRAVELS

★09/03/25: 8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు, సముద్రంలో శివలింగాలు (గుజరాత్); షిర్డీ: 14రో, 23యా; *07/04: రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 23యా, 10రో; *21/05 పూరి, కోణార్క్, గిరిజాదేవి 8రో, 11యా. భాస్కరరావు, Ph: 9848486847. NT-327495

★నేపాల్, ముక్తినాథ్, పశుపతినాథ్ 21/05; కాశీ, అయోధ్య, నైమిశారణ్యం, ప్రయాగ్ 24/04; పంచారామాలు, అన్నవరం 18/04. SKVM టూర్స్. Ph: 7032000178. NT-330652

★16/04/25 అయోధ్య, కాశీ, నేపాల్, ముక్తినాథ్ యాత్ర & 09/05/25 సరస్వతీ పుష్కరాలు, చార్‌ధామ్ యాత్ర. రై+బ+భో+వ. భాగ్యలక్ష్మి టూర్స్. Ph: 939761794. NT-00058

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

TRAINING

★ఫోటోషాప్ ఉపయోగించి ఆల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటి వద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ ఆల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: 9010292255. NT-329852

BUSINESS

★Loans for Business, Corporate and Individual (Secured, Unsecured, Fund Based and Non-Fund Based). We also clear the CIBIL issues. www.scorescape.in, Mobile: 7416246847. NT-09461

MULTIPLE EARNINGS

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. NT-327481

RENTAL

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148. NT-330582

★2BHK Flat with 3 A/c for Rent available at East Marredpally, beside Rail Nilayam Office. Ph: 6302599572. NT-00062

PROPERTY FOR SALE

★Industrial Land with Building for Warehouse/ Godown/Industry for Sale. Land area 720 Sq.yards. Building - 3000 Sft. RCC Construction. Location IDA Uppal Near to Nagole Metro Station. Ph: 9849232754. NT-330851

REAL ESTATE

★Good Investment on Highway Facing Open Plots, Flats & Independent Houses all are available within your budget. Price Starts from: 15 Lakhs to 2 Cr. For Details please Call me @ 7032025559. NT-337311

PLOT FOR SALE

★ఘటకేసర్ మున్సిపల్ కార్పొరేషన్‌కి అతి దగ్గరలో ఔషాపూర్, మహాదేవపూర్ & AIIMS హాస్పిటల్ వద్ద ఇళ్లు కట్టుకొనే HMDA Plots అతి తక్కువ ధరలో కలవు. Ph: 9704695889. NT-330555

★శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీ, ఫాస్ట్‌గా డెవలప్‌మెంట్ చెందుతున్న హైవే దగ్గర 8 లక్షలకే 200 గజాల ప్లాట్. సంప్ర॥ 9396882299. NT-329051

★Medipally-Uppal, Hyd. 705 Sq.Yrds, Sai Nagar Colony. E/N/S facing, 3 Sides 30 Feet Road. Full LRS Paid. Borewell, Electricity, Compound Wall & Gate. 8686030405, 9866133363. NT-329864

PLOT FOR SALE

★ORR Exit No: 10, నాగోల్, పసుమాముల, తారామతిపేట్‌కు దగ్గరలో HMDA, RERA Approved Plots గజం: 12,900/- మాత్రమే. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. Ph: 9392164556. NT-330575

★న్యూ వెంచర్: శ్రీశైలం హైవే కందుకూరు దగ్గర 200 Ft. రోడ్ ఫేసింగ్‌లో HMDA & RERA అప్రూవల్‌తో ప్రీమియం ప్లాట్స్ కలవు. బ్యాంకు లోన్స్. 9030996549. NT-329869

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 లక్షకే 121 చ॥ గజాల ప్లాట్ నారాయణఖేడ్‌లో మామిడి, బత్తాయి మొక్కలతో EMI కలదు. Cont: 8500664291. NT-329219

LAND FOR SALE

★ఆలేరు హైవేకు 16KM, యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల (మం) కొమ్మాయిపల్లి గ్రామంలో 8 ఎ॥ 30 గుంటల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. వెంచర్‌కు అనుకూలం. ఎకరాకు 45 లక్షలు. సంప్ర: 9553472146, 7893235431. NT-329129

FLAT FOR SALE

★2BHK Flat Resale @ 28L., CIFL Colony, East Anandbagh, Malkajgiri, Contact: 8919635203. NT-09252

★Neredmet Near Ramakrishnapuram MMTS Rly. Stn. 2&3 BHK Dlx. Flats Ready to Occupy with Occupancy Certificate. No GST, Community of 75 Flats. Ph: 9440148865, 9849529518. NT-1811

HOUSE FOR SALE

★Old House 266 Sq.yrds., Nort-West Corner, 30 Ft. x 20 Ft. Road at Pebbair Muncipality for Sale. 9700678568. NT-09462

WANTED

jobs Apply Now!

★AVR ఇన్‌స్టెంట్ గులాబ్ జామున్ మిక్స్ మరియు సేమియా పాయసం మిక్స్ (2+1) డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు స్త్రీ & పు. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 9618154354. NT-329868

★మీరు VRS, రిటైర్డ్, గృహిణులు మరియు ఇతరులు ఎవరైనా, ఎటువంటి పెట్టుబడి లేకుండా పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ ద్వారా నెలకు 75,000 నుండి ఆపైన సంపాదించుకునే సువర్ణ అవకాశం. సంప్ర: Ph: 7032025559. NT-337310

WANTED TEACHERS

★Req. Teachers Academics: Principals, V.P's, PGT, TGT, Primary & KG for all Subjects, Non-Academic Librarian, Music & Dance Master, H.R., Sports Coaches, Drivers & Transport Incharge. Walk in on 8th & 9th Mar. Sloka The School, Balapur X Road. Ph: 7071001222. NT-330708

CHANGE OF NAME

★I, S.SUDHAKAR VASAN, S/o. Mr. S.Srinivasan, Age: 62 yrs., R/o. Flat No. 308, Titanium, B-Block, Peerancheruvu Village, Under Bandlaguda Jagir Municipality, Gandipet Mandal, R.R. Dist., TS-500 086. I have Changed My Name from S.SUDHAGAR to S.SUDHAKAR VASAN for all Record purposes. NT-331021

★I, SHAIK BAKAR SAHEB, S/o. Noorahamad, R/o. Anand Nagar, Qutbullapur (M), M-M Dt. In My Passport No: X6049088 mentioned as UYALAWADA BAKAR SAHEB. But, My correct Name is SHAIK BAKAR SAHEB, S/o. Shaik Noorahamad for future all purposes. NT-1866

★I, JETTI RAJU YADAV, S/o. Jetti Anjaneyulu, R/o. H.No. 3-64/9/a/1, St.No. 02, Telang